



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 69 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా మంగళవారం 20 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 69 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, TUE 20 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur










# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 69 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా మంగళవారం 20 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 69 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, TUE 20 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur




## ఆ ఘటనలు చాలా వరకు మత ప్రమేయం లేనివే

**పెన్ పవర్ డెస్క్:**గత ఏడాది తమ దేశంలో మైనారిటీలకు సంబంధించిన ఘటనల్లో చాలా వరకు నేరపూరిత స్వభావం కలిగినవారు చేసినవే అని బంగ్లాదేశ్ పేర్కొంది. మతపరమైన ఉద్దేశాలు కారణం కాదని తెలిపింది. కొంతకాలంగా బంగ్లాదేశ్‌లో మైనారి టీలే లక్ష్యంగా జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకోవాలంటూ భారత్ ఒత్తిడి తీసుకొచ్చిన వేళ ఈ ప్రకటన వెలువడింది .మైనారిటీలకు సంబంధించి గతేడాది 645 ఘటనలు చోటుచేసుకున్నట్లు బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్

- మిగతా 7లో...

## ఇరవై ఏళ్లుగా చెబుతున్నాం.. ఇప్పుడు టైమొచ్చింది

- గ్రీన్ లాండ్ స్వాధీనంపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- తమ సూచనలను డెన్మార్క్ పెడచెవిన పెట్టిందని విమర్శ
- ఇన్నాళ్లుగా వేచి చూశాం.. ఇక తమ నియంత్రణలోకి తీసుకుంటామని వ్యాఖ్య

- మిగతా 7లో...



## భారత్‌కు వచ్చే పెట్టుబడుల్లో.. ఒక్క ఏపీకే 25 శాతం

- స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సీఎం చంద్రబాబు బృందం భేటీ
- ఏపీకి స్విస్ పెట్టుబడులను ఆకర్షించడంపై ప్రధానంగా చర్చ
- టెక్నాలజీ, ఫార్మా రంగాల్లో భాగస్వామ్యానికి ఆహ్వానం
- విద్యా సంస్థల మధ్య సహకారంపైనా కీలక చర్చలు
- ఇండియా-జుఖీూా ఒప్పందంతో ఏపీకి ప్రయోజనమని లోకేశ్ ధీమా



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు బృందం స్విట్జర్లాండ్ కు తరలివెళ్లింది. ఈ క్రమంలో వారు స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో జ్యూరిచ్‌లో సమావేశమయ్యారు. దీనిపై లోకేశ్ ట్వీట్ చేశారు. ఏపీ-స్విట్జర్లాండ్ మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడం, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు స్విస్ కంపెనీలను ప్రోత్సహించడంపై ఈ భేటీలో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు లోకేశ్ తెలిపారు. టెక్నాలజీ, మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రానిక్స్, ఫార్మా, రైల్వే, ఆర్ అండ్ డీ, ఇన్నోవేషన్ వంటి కీలక రంగాల్లో స్విస్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు గల అవకాశాలను ఈ సందర్భంగా లోకేశ్ వివరించారు. పారిశ్రామిక రంగంతో పాటు విద్యా రంగంలోనూ సహకారంపై చర్చించారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఫార్మా, వైద్య పరికరాలు, స్టార్టప్‌ల రంగాల్లో స్విట్జర్లాండ్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో ఏపీలోని విద్యా సంస్థల భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారించారు. దీని ద్వారా ఏపీకి చెందిన నిపుణులు, విద్యార్థులు, తెలుగు ప్రవాసులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఇటీవలే కుదిరిన ఇండియా-జుఖీూా (ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ అగ్రిమెంట్) ఒప్పందం ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, ఉద్యోగాలు, ఆవిష్కరణల పరంగా ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని మంత్రి లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం ఏపీకి స్విస్ పెట్టుబడులు రావడానికి మార్గాన్ని సుగమం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.



## టీం 11 ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెడతారా?

- జ్యూరిచ్ లో తెలుగు డయాస్పోరా సమావేశం
- సీఎం చంద్రబాబుతో పాటు పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఏపీకి రావొద్దని ఏడుపుగొట్టు టీం కంపెనీలకు ఈమెయిల్స్ పెడుతోందని విమర్శలు
- అర్థమైందా రాజా అంటూ పరోక్ష వ్యాఖ్యలు

**పెన్ పవర్ డెస్క్:**"ఏపీలో ఉన్న టీం 11' ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికి వస్తారా? అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ప్రశ్నించారు. పెట్టుబడుల కోసం తాము ప్రయత్నిస్తుంటే, ఏపీకి రావొద్దని ఆ 'ఏడుపుగొట్టు టీం' కంపెనీలకు ఈ-మెయిల్స్ పెడుతోందని ఆరోపించారు. కోడికత్తి, బాబాయి హత్య, ప్రజాధనంతో ప్యాలెస్ కట్టుకున్న క్రెడిట్ మాత్రమే వారికి దక్కుతుందని ఎద్దేవా చేశారు. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ వెళ్లిన ఆయన, జ్యూరిచ్ లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, పరోక్ష విమర్శలు గుప్పించారు."ఏపీలో టీం 11 ఉంది. అర్థమైందా రాజా? అదో ఏడుపుగొట్టు టీం. పెట్టుబడులు తీసుకువస్తామంటే ఏడుస్తారు. పెట్టుబడుల కోసం సింగపూర్ కు వెళితే.. ఏపీకి రావద్దని ఆ ఏడుపుగొట్టు టీం

- మిగతా 7లో...



## ఆఫీస్‌లో రాసలీలలు..

### డీజీపీ ర్యాంకు అధికారి బాగోతం

- మహిళతో రాసలీలలు... తీవ్ర వివాదంలో కర్ణాటక డీసీఆర్ఈ డీజీపీ రామచంద్రరావు
- డీజీపీ స్థాయి అధికారి రామచంద్రరావు రాసలీలల వీడియోలు వైరల్
- ఆఫీసులోనే మహిళతో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు
- అవి మార్ఫింగ్ వీడియోలని ఖండించిన డీజీపీ
- ఘటనపై నివేదిక ఇవ్వాలని ఆదేశించిన సీఎం సిద్ధరామయ్య
- గతంలో గోల్డ్ స్మగ్లింగ్ కేసులోనూ డీజీపీపై ఆరోపణలు

- మిగతా 7లో...

## కవిత కొత్త పార్టీ... రంగంలోకి ప్రశాంత్ కిశోర్!

- కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కవిత అడుగులు
- వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో వరుస సమావేశాలు
- తెలంగాణ జాగృతిని రాజకీయ శక్తిగా మారుస్తానని ప్రకటన
- మైనార్టీలు, బీసీలు, యువతకు తన పార్టీలో చేరాలని ఆహ్వానం



**పెన్ పవర్ డెస్క్:**బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చాక, తన రాజకీయ భవిష్యత్తుపై కల్వకుంట్ల కవిత పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రయత్నాలను ఆమె ముమ్మరం చేశారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, కార్యాచరణ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) ఆమెకు సహాయం అందిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో తీవ్రమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది.గత రెండు నెలల వ్యవధిలో ప్రశాంత్ కిశోర్ రెండుసార్లు హైదరాబాద్ వచ్చి కవితతో రహస్యంగా సమావేశమయ్యారని సమాచారం. ఇటీవల సంక్రాంతి

- మిగతా 7లో...

## బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక

- ఉదయం పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నబీన్
- జేపీ నడ్డా పదవీ కాలం ముగియడంతో అనివార్యమైన ఎన్నిక
- గత ఏడాది డిసెంబర్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం



**పెన్ పవర్ డెస్క్:**భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.దఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నితిన్ నబీన్ ప్రస్తుతం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఈ ఎన్నిక జరిగింది.నితిన్ నబీన్ (46) బీహార్ రాష్ట్రానికి చెందినవారు. ఆయనను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గత ఏడాది డిసెంబర్‌లో బీజేపీ ప్రకటించింది. ఆయనను

- మిగతా 7లో...

## వైసీపీ అధికారంలోకి రాగానే నారా లోకేశ్‌ను అరెస్ట్ చేస్తాం

- ఎన్టీఆర్ పై చంద్రబాబుకు గౌరవం లేదన్న లక్ష్మీపార్వతి
- ఎన్టీఆర్ కు భారతరత్న ఇప్పించడంలో వెనకడుగు వేస్తున్నారని మండిపాటు
- తమ ప్రభుత్వం రాగానే లోకేశ్ పై ఎంక్వైరీ కమిషన్ వేస్తామని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత లక్ష్మీపార్వతి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మోసాలు, వెన్నుపోటు రాజకీయాలు చంద్రబాబుకు కొత్తకాదని, ఇవన్నీ ఆయనకు అలవాటేనని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ పేరుతో రాజకీయాలు చేయడం తప్ప,

- మిగతా 7లో...





## తొలిరోజే వందేభారత్ ట్రైన్‌లో చెత్త..

- ప్రతీ కోచ్ లో డస్ట్ బిన్ ఏర్పాటు.. అయినా సీటు దగ్గరే చెత్త పడేసిన ప్రయాణికులు
- వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఈ తప్పెవరిదంటూ ప్రశ్నించిన ఓ ప్రయాణికుడు
- సివిక్ సెన్స్ లేదంటూ తీవ్రంగా మండిపడుతున్న నెటిజన్లు

**పెన్ పవర్ డెస్క్:** ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి ప్రపంచ స్థాయి సదుపాయాలు కల్పిస్తుంటే వాటిని సరిగ్గా వాడుకోలేకపోతున్నాం.. కనీస బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నాం.. అంటూ రైల్వే ప్రయాణికుడు ఒకరు సోషల్ మీడియాలో వాపోయాడు.

వివరాలు 7లో..

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# హర్షిత్ రెడ్డికి నోటీసులు.



తిరుపతి పెన్ పవర్ జనవరి 19.

చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ఎస్వీ యూనివర్సిటీ పోలీసులు నోటీసులు అందించారు ఈ నెల తొమ్మిదిన విద్యార్థి సంఘాలు ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యార్థి సంఘాలపై పోలీసులు చేస్తున్న అక్రమ కేసులు ఎత్తేయాలంటూ డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల కు మద్దతుగా వెళ్లిన రాష్ట్ర వైసీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తో పాటు 14 మంది విద్యార్థి సంఘం నాయకులపై కేసు నమోదు చేశారు అయితే ఎస్ వి యూనివర్సిటీ పోలీసులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఇంటికి వెళ్లి నోటీసులు అందించారు.



# తెలుగు ప్రజల ఆరాధ్యుడు యోగివేమన

**శ్రీకాళహస్తి రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చెంచురెడ్డి**

**శ్రీకాళహస్తిలో ఘనంగా యోగివేమన జయంతి వేడుకలు**

శ్రీకాళహస్తి , పెన్ పవర్, జనవరి ,19 :
తెలుగు ప్రజల ఆరాధ్యుడు, ప్రజాకవి యోగివేమన అని శ్రీకాళహస్తి రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చెంచు రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో సోమవారం యోగివేమన జయంతిని రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగివేమన పేరు తెలియని తెలుగువారు ఉండరని పేర్కొన్నారు. చరిత్ర ప్రకారం యోగివేమన వినుకొండ ప్రాంతంలో రెడ్డి రాజుల వంశంలో జన్మించారని తెలిపారు. కదిరి మండలం కటారి పల్లెలో ఆయన జీవసమాధి ఉన్నట్లు చరిత్ర చెబుతోందన్నారు.
జీవితంపై వైరాగ్యం చెంది వేమారెడ్డి వేమనగా మారి ప్రజలను చైతన్యపరిచే పద్యాలు రచించారని చెప్పారు. సామాజికవేత్తగా, తత్వవేత్తగా యోగివేమన తన పద్యాల ద్వారా సమాజంలోని అన్యాయాలు, మూఢనమ్మకాలపై పోరాటం చేసి ప్రజల్లో ప్రజాచైతన్యాన్ని నింపారని కొనియాడారు. అందుకే యోగివేమనకు ప్రజాకవి అనే బిరుదు లభించిందని పేర్కొన్నారు. యోగివేమన జయంతిని జనవరి 19న రాష్ట్ర పండుగగా ప్రకటించిన ఏపీ ప్రభుత్వం ఆయన జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సునీల్ కుమార్ రెడ్డి, మునిరెడ్డి, రవికుమార్ రెడ్డి, రఘునాథ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కన్నలి ప్రభాకర్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజారెడ్డి, చంద్రారెడ్డి, ఆర్.కే. ప్రసాద్ రెడ్డి, గురవారెడ్డి, మహేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హోటల్ చోరీ కేసులో నిందితుడు అదుపులోకి...!

## - 88 గ్రాముల బంగారం రికవరీ.

తిరుపతి పెన్ పవర్ జనవరి 19.

తిరుపతి పెద్ద కాపు లే అవుట్ లో ఉన్న శ్రీ లక్ష్మీ శ్రీనివాస గ్రాండ్ హోటల్ లో జరిగిన చోరీ కేసులో నిందితుడిని గుర్తించారు తిరుపతి ఈస్ట్ పోలీసులు. నిందితుడి వద్ద నుండి 88 గ్రాముల బంగారు నగలను రికవరీ చేశారు. శ్రీవారి దర్శనానికి వచ్చిన తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్ కు చెందిన బాలకృష్ణన్ కుటుంబం. విడిది కోసం తిరుపతిలోని పెద్ద కాపు లేఔట్ లో ఉన్న శ్రీ లక్ష్మీ శ్రీనివాస గ్రాండ్ హోటల్లో రూమ్ అద్దెకుతీసుకొని బస చేశారు. రూమ్ లోని దిండు కింద ఉంచిన 88 గ్రాముల బంగారు చైను హోటల్ రూమ్ బాయి తస్కరించాడు. చైన్ కనపడకపోవడంతో ఈనెల 16న బాధితుడు తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. క్రైమ్ నెంబర్ :44/2026 కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు పోలీసులు.ఈస్ట్ పోలీసుల విచారణలో రూమ్ బాయే చేతివాటం ప్రదర్శించినట్టు తేల్చేశారు. నిందితుడు నుండి 88 గ్రాముల బంగారు ఆభరణాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే నిందితుడిని నేడో, రేపో అరెస్ట్ చూపేయత్నం చేస్తున్నారు




# ఇరువురు గుర్తు తెలియని వ్యక్తులు మృతి.





తిరుపతి పెన్ పవర్ జనవరి 19.

తిరుపతి రుయా ఆసుపత్రి సమీపంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. బిక్షాటన చేస్తూ పాద చారులు నడిచే ప్రాంతంలో జీవిస్తున్నట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని రుయా మార్చురీలో భద్రపరచారు. అలిపిరి టోల్ గేట్ సమీపంలోని మరో వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అలిపిరి జూ పార్క్ రోడ్డులోని రోడ్డుకు సమీపంలోని అటవీ ప్రాంతం లోని ఓ చెట్టుకు ముడి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన చోటు చేసుకుంది, అయితే మృతుడు 2530 ఏళ్ల మధ్య ఉన్న వ్యక్తిగా తెలుస్తుంది.స్థానికులు గమనించి పోలీసులకు సమాచారాన్ని చేరవేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుడు వద్ద ఏమైనా ఆధారాలు దొరుకుతాయేమోనని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆధారాలు లభించకపోవడంతో మృతదేహాన్ని రుయా మార్చురీకి తరలించి భద్రపరిచారు. మృతుడు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వలసకూలీగా అనుమానిస్తున్నారు. మృతదేహాలను ఎవరైనా గుర్తించిన ఎడల తిరుపతి వెస్ట్ పోలీసులను సంప్రదించాలంటూ కోరుతున్నారు.

# పిల్లల భవిష్యత్తుకు ముప్పు!

## స్కూల్ ఆవరణలో మద్యం బాటిళ్ల గుట్టలు

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ , జనవరి ,19 :
శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్ పి బి ఎస్ జెడ్పి బాయ్స్ హై స్కూల్ బయటి స్కూల్ ఆవరణ, గ్రౌండ్ మద్యం తాగుబోతుల అడ్డాగా మారింది. పగలు పూటే మందుబాబులు పాఠశాల పరిసరాల్లో మద్యం సేవించి, ఖాళీ బాటిళ్లను ఎక్కడ పడితే అక్కడ పడేసి చందరగోళం సృష్టిస్తున్నారు.
పిల్లలు చదువుకోవాల్సిన పాఠశాల ప్రాంగణంలో మద్యం బాటిళ్ల గుట్టలు దర్శనమిస్తుండటంతో విద్యార్థుల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. తాగుబోతుల హడావుడితో స్కూల్‌కు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

*** ఇది ఎవరి బాధ్యత?**

*** పోలీసులు, విద్యాశాఖ, మున్సిపల్ అధికారులు ఏమి చేస్తున్నారు?**

*** పాఠశాలల చుట్టూ మద్యం తాగడంపై చర్యలు ఎక్కడ?**



తక్షణమే ఈ ప్రాంతంలో గస్తీ పెంచి, మద్యం తాగుబోతులపై కఠిన చర్యలు తీసుకోకపోతే పిల్లల భవిష్యత్తుతో ఆటలాడినట్లే అవుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# ఆత్మకూరు ఎస్సై షేక్ జిలాని పుట్టినరోజు సంబరాలను ఘనంగా నిర్వహించారు.



ఆత్మకూరు పెన్ పవర్ జనవరి 19.

ఆత్మకూరు పట్టణంలోని కొందరు యువత ఆయన పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని వెంకట్రావుపల్లి గ్రామ ఎస్టీ కాలనీలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అతిథిగా వచ్చిన ఎస్ఐ షేక్ జిలాని ఆయన కుమారుల చేతులమీదుగా గిరిజనులకు భోజన ప్యాకెట్లను, తాగునీటి బాటిల్లను అందజేశారు. ఆత్మకూరు ప్రజల అభిమానాన్ని చురగొన్న ఎస్సై జిల్లాని ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని యువత ఈ సందర్భంగా ఆకాంక్షించారు కార్యక్రమంలో భరత్, షరీఫ్, ఆది నారాయణ, అశోక్, ఖాజా రహమతుల్లా, నాగేంద్ర, మస్తాన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన గునుకుల కిషోర్‌ను కలవటానికి భారీగా వచ్చిన యువత



నెల్లూరు పెన్ పవర్ జనవరి 19.

నాయకత్వం కోసం ఆత్రుత పడాల్సిన అవసరం లేదు నిబద్ధతతో జనసేనకు పనిచేస్తూ పోతే రాబోయే రోజుల్లో తప్పకుండా మంచి గుర్తింపు వస్తుందిఅధికారం చలాయించడం కాకుండా అన్నయ్య పవన్ కళ్యాణ్ జనసేన ద్వారా మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావడమే మన లక్ష్యం..కిషోర్ గునుకుల జనసేన పార్టీ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు నియోజకవర్గం గాంధీ గిరిజన సంఘం నుంచి తనను కలిసేందుకు వచ్చిన యువతతో కొద్దిసేపు మాట్లాడటం జరిగింది, "నేనే గొప్ప అనే భావనతో ముందుకెళ్లినవారంతా కాలగర్భంలో కలిసిపోయారని, జనసేనలో పనిచేస్తున్న ప్రతి కార్యకర్త నేరుగా పవన్ కళ్యాణ్ అనుసంధానమై ఉన్నారన్న విషయాన్ని మనం మరచిపోవద్దని అన్నారు.ఎలాంటి వ్యక్తిగత పరిచయాలు లేకున్నా, అన్నదమ్ములుఅక్కచెల్లెళ్లలో అభిమానాన్ని సంపాదించుకున్న నాయకుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అలాంటి నాయకత్వాన్ని ఆజన్మాంతం మరవలేమని కిషోర్ స్పష్టం చేశారు. యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, మీ ప్రాంతాల్లోని స్థానిక సమస్యలను గుర్తించండి, వాటి పరిష్కార మార్గాలను మనమంతా కలిసి వెతుకుదాం అని సూచించారు.భవిష్యత్ తరాలకు కొత్త రాజకీయాన్ని అందించాలనే పవన్ కళ్యాణ్ ఆశయాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో సమర్థులైన అభ్యర్థులను సిద్ధం చేసి, నిలబెట్టి గెలిపించే దిశగా యువత కృషి చేయాలని కిషోర్ పిలుపునిచ్చారు.



# అగ్నిప్రమాదంలో పేద దళిత కుటుంబం సర్వం కోల్పోయింది

# ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి : బాధితుల విజ్ఞప్తి







శ్రీకాళహస్తి రూరల్ ,పెన్ పవర్ ,జనవరి ,19 :
తిరుపతి జిల్లా కేవీబి పురం మండలం అంజూరు దళితవాడలో నివసిస్తున్న కాటయ్య మౌనిక కుటుంబం ఘోర అగ్నిప్రమాదానికి గురైంది.
రెండు పూరిళ్లలో మౌనిక, ఆమె అత్త, తల్లి కలిసి నివాసం ఉంటున్నారు.
ఈ నెల 18వ తేదీ (ఆదివారం) ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో మౌనిక ఇంటి బయట పనులు చేస్తుండగా అకస్మాత్తుగా ఇంట్లో మంటలు చెలరేగాయి. మంటలు వ్యాపించడాన్ని గమనించిన మౌనిక వెంటనే లోపల ఉన్న చిన్నపిల్లలను బయటకు తీసుకొచ్చి ప్రాణాపాయం నుంచి కాపాడింది.
అయితే అప్పటికే మంటలు తీవ్రంగా వ్యాపించడంతో ఇంట్లో ఉన్న బంగారు నగలు (సుమారు ₹0,000 విలువ)
దుస్తులు
వంట పాత్రలు
గృహోపకరణాలు
నిత్యావసర వస్తువులు
అన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో కుటుంబం సర్వస్వం కోల్పోయి నిరాశ్రయంగా మారింది.
ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, అలాగే సాక్షి దారుగో మండల సాయాధికారులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. గతంలో ప్రభుత్వం ద్వారా తీసుకున్న సాయం, రుణం కూడా ఈ ప్రమాదంలో పూర్తిగా నష్టపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం, నివాస సదుపాయం కల్పించాలని గ్రామస్తులు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.



# టిడిపి నాయకుడిపై వైసిపి దాడి..

## - శ్రీకాళహస్తిలో రాజకీయ ఉద్రిక్తత

శ్రీకాళహస్తి, పెన్ పవర్ , జనవరి, 19 :
శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, నందమూరి అభిమాన సంఘం రాష్ట్ర నాయకుడు వజ్రం కిషోర్‌పై వైసిపి నాయకుడు దాడి చేయడం తీవ్ర రాజకీయ కలకలం రేపింది. శ్రీకాళహస్తి గ్రామీణ మండలం పెనుబాక గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది.
ఎన్డీయే కూటమి ప్రభుత్వ పాలనలో శాంతి భద్రతల పరిరక్షణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, వైసిపి శ్రేణులు 'రప్పా..రప్పా' నినాదాలతో రెచ్చిపోతున్నాయని టిడిపి నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న అసాంఘిక శక్తులను కట్టడి చేయాలని, అరాచక రాజకీయాలకు పాల్పడుతున్న వైసిపి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శాంతి కోసం చేస్తున్న ప్రయత్నాలను వైసిపి ఉద్దేశపూర్వకంగా భగ్నం చేస్తోందని విమర్శించారు.
దాడిలో గాయపడిన వజ్రం కిషోర్ ప్రస్తుతం శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఆయనను టిడిపి నాయకులు మిన్నల్ రవి, డా.యం.ఉమేష్ రావు, యం.సుబ్బయ్య, కోట చంద్రశేఖర్, సంజాకుల మురళీకృష్ణ, ప్రభాకర్ తదితరులు పరామర్శించి ధైర్యం చెప్పారు.

# జిల్లా హోదా కోసం గూడూరు పోరాటం

## ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ప్రజల బాధ



గూడూరు, పెన్ పవర్,జనవరి,19:
గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గత 44 రోజులుగా గూడూరు పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరానికి గూడూరు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి సంఘీభావం తెలుపుతున్నారు.
ఈ ఉద్యమంలో భాగంగా గూడూరు ప్రజల ఆవేదనను కొందరు ఆప్తులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి వివరించారు. గూడూరుకు జిల్లా హోదా ఇవ్వకపోవడం వల్ల ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల బాధను శ్రద్ధగా విన్న చంద్రబాబు నాయుడు ఈ విషయంపై త్వరలో విచారణ జరిపిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిసింది.
ఈ సందర్భంగా ఉద్యమానికి మద్దతుగా పలువురు ప్రముఖులు సంఘీభావం తెలిపారు. వారిలో
భారత్ వికాస్ పరిషత్ సౌత్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కంకణాల పెంచల నాయుడు,
బి.ఎం. చంద్రశేఖర్, కొడిగలపూడి సతీష్, ఉప్పు రాము, ఎల్లసిరి సుబ్బారెడ్డి,
అళగర్, పంటా శ్రీనివాసులు రెడ్డి, చిరంజీవి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
గూడూరు అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా జిల్లా హోదా అత్యవసరమని వారు పేర్కొంటూ, ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు

# అన్ని డివిజన్లలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



## మేయర్ రూప్ కుమార్ యాదవ్

నెల్లూరు పెన్ పవర్ జనవరి 19.
నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రతి రోజూ ఫాగింగ్ ప్రక్రియను అమలు చేస్తూ, ఆయిల్ బాల్స్ పిచికారి, డ్రైను కాలువల పూడికతీత తదితర కార్యక్రమాలతో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నామని మేయర్ రూప్ కుమార్ యాదవ్ తెలియజేశారు.
కమిషనర్ వైఓ నందన్ నెల్లూరు నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు.
సమీక్ష సమావేశంలో టిడిపి రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పట్టణ పురపాలక శాఖ మంత్రివర్యులు నారాయణ, రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల ఆలోచనల మేరకు నగరవ్యాప్తంగా దోమల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అందరి అభిప్రాయాలను చర్చించి ప్రణాళికలను రూపొందించేందుకు సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు. నగరవ్యాప్తంగా దోమల నివారణతో పాటు వీధి కుక్కల నియంత్రణ, రోడ్లపై పశు వుల సంచారం, ప్రజలను ఇబ్బంది పెట్టే కోతుల సంచారం అంశాలపై పటిష్టమైన కార్యాచరణను రూపొందించి, స్థానిక కార్పొరేటర్ లను సమన్వయం చేసుకుంటూ అమలు చేయనున్నామని స్పష్టం చేశారు.
టిడిపి రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు లోకేష్ నారాయణ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ల సహకారంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అత్యంత వేగవంతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అయితే దోమలతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతూ రూరల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రధాన సమస్యగా ఈ ఆశయాన్ని తెలియజేస్తున్నారని వివరించారు నగర పాలిక సంస్థ శానిటేషన్ విభాగం ఆద్యములో ప్రణాళిక బద్దంగా దోమల నిర్మాణం కు చర్యలను అత్యంత వేగవంతంగా తీసుకునేలా అధికారులతో సమీక్షించమని తెలిపారు స్థానిక సమస్యలపై కార్పొరేటర్లకు లేదా రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం వాట్సాప్ నెంబర్ కు సమాచారం అందిస్తే దక్షిణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు
కమిషనర్ ఆనంద్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లను 9 జోన్లుగా విభజించి దోమల నిర్మానులకు శానిటేషన్ సిబ్బంది ద్వారా ప్రత్యేక కార్యక్రమంలో నిర్వహించేందుకు నిర్ణయించమని తెలిపారు నూతనంగా కొనుగోలు చేసిన 50 షాగింగ్ మిషన్ లతోపాటు గతం నుంచి వినవే ఇస్తున్న భారీ ఫారింగ్ మిషన్లో కూడా ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని తెలిపారు ప్రతిరోజు డివిజన్లో వారీగా క్షేత్రస్థాయిలో జరిపే డ్రైను కాలవలో దోమలు మందు పిచికారి ఫాగింగ్ ప్రక్రియ పూర్తి వివరాలను కార్యాలయంలోని ఉన్నత అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు ఈ సమావేశంలో వివిధ విభజన కార్పొరేటర్లు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి మలేరియా విభాగం డాక్టర్ జి జి య వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహర్ శానిటేషన్ సూపర్వైజర్లు ఇన్నె క్టర్లు పాల్గొన్నారు

# చిన్నతనం నుంచే విద్యతో పాటు అధ్యాత్మిక చింతన అవసరం

## మదీనా వాచ్ అధినేత హాజీ ఇంతియాజ్ అహ్మద్





గూడూరు, పెన్ పవర్,జనవరి,19 :
చిన్నతనం నుంచే పిల్లలు విద్యతో పాటు అధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని నెల్లూరు మదీనా వాచ్ అధినేత హాజీ ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. గూడూరు మండలం విందూరు గ్రామంలో విద్యతో పాటు పవిత్ర ఖురాన్‌ను అభ్యసించిన చిన్నారులను ఆయన సన్మానించి బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా హాజీ ఇంతియాజ్ మాట్లాడుతూ, విందూరు వంటి గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక-విద్యా కార్యక్రమం నిర్వహించడం ఆనందకరమని అన్నారు. మత గురువుల సేవలను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.చిన్ననాటి నుంచే పిల్లలు ధార్మిక విద్యపై ఆసక్తి పెంచుకుని, దీన్-ఏ-ఇస్లాం మార్గంలో నడవాలని ఆకాంక్షిస్తూ మదీనా వాచ్ అధినేత హాజీ ఇంతియాజ్ అహ్మద్ వారి మిత్రబృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. విందూరు గ్రామంలోని అబూబకర్ సిద్ధిక్ మస్జిద్‌లో ఖురాన్ పూర్తిచేసి, సూరాలను అభ్యసించిన 3 నుంచి 10 సంవత్సరాల లోపు వయసున్న చిన్నారులను ప్రోత్సహించేందుకు ఆయన సొంత ఖర్చులతో తోఫాలు (బహుమతులు) అందజేశారు.గ్రామంలో సుమారు 70 మంది పిల్లలు ఖురాన్ అభ్యసిస్తుండగా, చెన్నై, గూడూరు, నెల్లూరు నుంచి వచ్చిన ముస్లిం మత పెద్దలు చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో 20 మందికి పైగా పిల్లలు ఖురాన్ గ్రంథం పూర్తి చేసిన శుభ సందర్భంగా మత పెద్దలు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా హాజీ ఇంతియాజ్ మాట్లాడుతూ విందూరు గ్రామ మదర్సా నిర్వాహకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పిల్లలను చక్కటి క్రమశిక్షణతో తీర్చిదిద్దిన తల్లిదండ్రులను అభినందించారు. ప్రతి ఒక్కరూ అరబ్బీ, ఇంగ్లీష్, తెలుగు భాషల్లో ప్రావీణ్యం సంపాదించడం సమాజాభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ లతీఫ్, షహాబుద్దీన్, తమీజుల్ హక్, షఫీ మౌలానా, గ్రామ ప్రజలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి ఏనుగు మృతి




**- అనుమానాస్పద స్థితిలో ఒంటరి ఏనుగు మృతి!**

**-కరెంటు పెట్టి చంపేశారా? లేక అనారోగ్యమా?**

గంగవరం, పెన్ పవర్, జనవరి,19
అనుమానాస్పద స్థితిలో ఒంటరి ఏనుగు మృతి చెందింది.మండలంలోని కల్లుపల్లి పంచాయతీ అటవీ ప్రాంతం సమీపంలోని రైతు ఈశ్వరయ్య పంట పొలాల్లో సోమవారం ఓ ఏనుగు మృతిచెంది పడిఉంది.ఇది గమనించిన సమీప గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారాన్ని అందించారు.
అయితే ఏనుగు మృతదేహం సమీపంలో తెగిపడిన విద్యుత్తు తీగలను చూస్తే మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.కాగా ఏనుగును కరెంటు పెట్టి చంపేశారా? లేదా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి చనిపోయిందా?లేదా గతంలో పట్టణంలోకి వచ్చినప్పుడు చిన్నపాటి గాయాలయ్యాయి. ఈ కారణంగా సుదీర్ఘ అనారోగ్య కారణాల వలన మృతి చెందిందా అనే విషయాలు అటవీశాఖ అధికారుల విచారణలో తెలియజేయాల్సి ఉంది.గతంలో పలమనేరు నియోజకవర్గ కౌండిన్య అటవీ పరిధిలో కొన్ని ఏనుగులు ప్రమాదవశాత్తు మరియు కరెంట్ షాక్ వలన కొన్ని ఏనుగులు చనిపోయిన విషయం పాఠకులకు తెలిసిందే.

**ఈ ఏనుగు ఆ ఏనుగే నా ?**

గత సంవత్సరం సెప్టెంబరు నెల13వ తేదీన ఓ ఒంటరి ఏనుగు పలమనేరు పట్టణానికి సమీపంలో ని ఆంజనేయ స్వామి గుడి వైపు నుండి బెంగళూరు-తిరుపతి బైపాస్ రోడ్డు మీదుగా గంగవరం పంచాయతీ కేంద్రంలోకి వచ్చి,ఇక్కడ నున్న పంటపొలాలను త్రొక్కి నాశనం చేయడమే కాకుండా దానిని అడవి వైపు మళ్లించడానికి వెళ్లిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి సుకుమార్ పై దాడిచేసిన ఘటనను ప్రజలు ఇంకా మరచిపోలేదు.అయితే అప్పుడు ఇటువైపు వచ్చిన ఏనుగును తిరిగి అడవిలోకి అధికారులు మళ్లించారు.అయితే ఇదే ఏనుగు కీలపట్ల, కొత్తపల్లి,జగమర్ల తదితర ప్రదేశాలలోని రైతుల పంటపొలాలను నిత్యం తొక్కి నాశనం చేస్తోందని ఇటీవల బాధిత రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.కాగా ఇదే గున్న ఏనుగు ఇక్కడ ఇలా అనుమానాస్పద స్థితిలో మృతి చెందిందా అని అధికారులు ధ్రువీకరించాలి.

**విచారణ జరుపుతున్నాము: జిల్లా అటవీశాఖ అధికారులు**

ఒంటరి ఏనుగు ఏ కారణం చేత చనిపోయిందో ఇంకా నిర్ధారించుకోలేదని,ఏనుగును వైద్యుల పర్యవేక్షణలో పోస్టుమార్టం చేసి,పూర్తి వివరాలు త్వరలో తెలుపుతామని జిల్లా అటవీశాఖ అధికారి సుబ్బరాజు అన్నారు. ఇందులో ఆయనతో బాటు సబ్ డిఎఫ్ఓ.వేణుగోపాల్, ఎఫ్ఆర్ఓ.నారాయణ,ఎఫ్ఎస్ఓ సుకుమార్, ఎఫ్బిఓ పరమేష్,ఏ ఎఫ్బిఓ రమణారెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ వాక్సినేషన్ కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలి

పలమనేరు,పెన్ పవర్,జనవరి 19,
వాక్సినేషన్ కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి వెంకటప్రసాద్ అన్నారు.సోమవారం గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి ఆధ్వర్యంలో నియోజకవర్గ క్షేత్రస్థాయి సిబ్బందికి మరియు సూపర్వైజర్ అందరికీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఇండికేటర్ను వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో ప్రతి గర్భవతికి అందాల్సిన సేవలు మరియు చిన్నపిల్లలకు వేయు వ్యాక్సినేషన్స్ ను సరైన సమయంలో ఇవ్వాలని,అలాగే గ్రామస్థాయిలో దీర్ఘకాలికమైన జబ్బులతో బాధపడుతున్న రోగులను గుర్తించి సకాలంలో వైద్యం అందేటట్లు చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు.ఆయన వెంట గంగవరం మండల వైద్యులు శ్రీనివాసులు మరియు వైద్యులు డాక్టర్ లహరి,పత్తికొండ వైద్యులు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి,సూపర్ వైజర్ జ్యోతీశ్వర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా యోగి వేమారెడ్డి జయంతి



పలమనేరు,పెన్ పవర్,జనవరి 19,
యోగి వేమారెడ్డి జయంతి ఉత్సవాలను నియోజకవర్గ రెడ్డి అభ్యుదయ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు నిర్వహించారు.యోగి వేమారెడ్డి జయంతి ఉత్సవాలలో భాగంగా పలమనేరులో రెడ్డి అభ్యుదయ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని బాణాసంచాలతో, కోలాటాల కోలాహాలంతో,నృత్య కళాకారులతో తెలుగు కవులతో,చిన్నపిల్లలతో, అతిరథ మహారథులతో పండుగ వాతావరణం లో రెడ్డి అభ్యుదయ సంక్షేమ సంఘం నిర్వహించారు. ఈకార్యక్రమశీ ప్రభుత్వం అధికారకంగా నిర్వహించడం కూడా శుభపరిణామమన్నారు.ఈ కార్యక్రమానికి రెడ్డి సామాజికవర్గం సభ్యులు తండోపతండలుగా విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలమనేరు తహాశీల్దార్ ఇన్బనాథన్,ఎంపీడీవో లు భాస్కర్ మరియు కవి,రచయిత బాలాజీ సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి, మరియు రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు జయరాం రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెంకటమునిరెడ్డి, ట్రెజరర్ మల్లేశ్వర్ రెడ్డి, స్టేట్ రెడ్డిసంఘ డైరెక్టర్ పల్లెరుచులు అమర్నాథ్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు నాగరాజురెడ్డి,బాబురెడ్డి,పిఆర్ఓ శీనురెడ్డి,అన్ని మండలాల రెడ్డి సోదరులు,కవులు, కళాకారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీపై కత్తి కేంద్ర కుట్రను తిప్పికొట్టాలి

### MGNREGA రద్దుకు దారి తీసే జి-రామ్-జీ పథకానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన






శ్రీకాళహస్తి, పెన్ పవర్, జనవరి,19 :
ఏఐసీసీ, పీసీసీ పిలుపుమేరకు తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మండలం వేడాం గ్రామం వద్ద ఉపాధి హామీ కార్మికులతో కలిసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చాలనే దురుద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం జి-రామ్-జీ పథకాన్ని ప్రవేశపెట్టిందని తీవ్రంగా విమర్శించారు. పథక మార్పుల పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తూ, రాబోయే రోజుల్లో ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా రద్దు చేసే కుట్ర జరుగుతోందని హెచ్చరించారు.
తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే దేశ స్వాతంత్ర్యానికి ప్రతీక అయిన గాంధీజీని, యావత్ భారతదేశాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. గ్రామీణ పేదరిక నిర్మూలన, వలసల నివారణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేయడం ఆందోళనకరమని అన్నారు. ఇప్పటికే లోటు బడ్జెట్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై జి-రామ్-జీ పథకం వల్ల 40 శాతం ఆర్థిక భారం పడుతుందని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, మండల యువజన అధ్యక్షులు నవీన్, నాగరాజు, మహేష్, అరుణ్, అల్లావుద్దీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వి ఎస్ యూ లో 'ఆర్ ప్రోగ్రామింగ్, ఏ ఏం ఓ ఎస్ పై జాతీయ స్థాయి వర్క్‌షాప్ ప్రారంభం.

నెల్లూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: పెన్ పవర్:
నెల్లూరు: విక్రమ సింహపురి యూనివర్సిటీలోని పర్యాటక నిర్వహణ మరియు గణాంకాల విభాగం ఆధ్వర్యంలో, పిఎంఉష (ప్రధాన్ మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్) నిధుల సహాయంతో "డేటా విశ్లేషణ మరియు విజువలైజేషన్ కోసం 'ఆర్' ప్రోగ్రామింగ్ మరియు ఏ ఏం ఓ ఎస్ పై సమగ్ర ఒక వారం వర్క్‌షాప్" సోమవారం ఘనంగా ప్రారంభమైంది. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.




డేటా విశ్లేషణతోనే అంతర్జాతీయ అవకాశాలు: వీసీ.
ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో డేటా విశ్లేషణ, విజువలైజేషన్ నైపుణ్యాలు పరిశోధన మరియు పరిశ్రమల రంగాల్లో అత్యంత కీలకమని పేర్కొన్నారు. 'ఆర్' ప్రోగ్రామింగ్, ఏ ఎం ఒ ఎస్ వంటి ఆధునిక సాఫ్ట్‌వేర్‌లపై అవగాహన పెంచుకోవడం ద్వారా విద్యార్థులు, పరిశోధకులు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడగలరని ఆయన ఆకాంక్షించారు. ౹ావీఖూనాా పథకం ద్వారా వర్సిటీలో మౌలిక సదుపాయాలు, అకడమిక్ నాణ్యత మెరుగుపడుతున్నాయని తెలిపారు.
ప్రాయోగిక నైపుణ్యం అవసరం: రిజిస్ట్రార్‌లిబి
యూనివర్సిటీ రిజిస్ట్రార్ (ఇన్‌చార్జ్) డా. కె. సునీత మాట్లాడుతూ, కేవలం సిద్ధాంత జ్ఞానమే కాకుండా సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించడం నేటి ఉద్యోగ ప్రపంచంలో అవసరమన్నారు. ఇటువంటి వర్క్‌షాప్‌లు పరిశోధకుల్లో విశ్లేషణా సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని వివరించారు.

**నిపుణుల కీలకోపన్యాసం**

ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యాసంస్థల నుండి నిపుణులు హాజరై తమ విజ్ఞానాన్ని పంచుకున్నారు:
డా. సుధీశ్ కుమార్ కట్టుమన్నిల్ (ఐ ఎస్ ఐ చెన్నై): 'ఆర్' ప్రోగ్రామింగ్ ద్వారా సంక్లిష్ట డేటాను సులభంగా విశ్లేషించవచ్చని, ఏ ఎం ఓ ఎస్ ద్వారా స్ట్రక్చరల్ ఈక్వేషన్ మోడలింగ్ (ంవఎ) వంటి అధునాతన పద్ధతులను అమలు చేయవచ్చని వివరించారు.డా. మలొలన్ సుందరరామన్ (ఎన్ ఐ టి, తిరుచిరాపల్లి): మేనేజ్‌మెంట్ రంగంలో డేటా ఆధారిత నిర్ణయాల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఈ సాఫ్ట్‌వేర్‌ల వినియోగం పరిశోధన ఫలితాల ఖచ్చితత్వాన్ని పెంచుతుందని తెలిపారు.గౌరవ అతిథి మరియు పిఎంయు ఎస్ హెచ్ ఎ సమన్వయకర్త ప్రొఫెసర్ జి. విజయ ఆనంద కుమార్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సమర్థవంతంగా వాడుకుంటూ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యార్థుల ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్. విజయ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పి ఎంయు ఎస్ హెచ్ ఏ కార్యాచరణ సమన్వయకర్త డా. కోట నీలా మణి కాంత, సహ-సమన్వయకర్తలు ప్రొఫెసర్ కె వి ఎస్ ఎన్ జవహర్ బాబు, డా. పి. సుజాత, డా. ఆర్.వి.వి.ఎస్. నాగభూషణ రావు, డా. ఎం. త్యాగరాజు, శ్రీ ఎం. విక్రమ్ కుమార్, డా. చీర్ల ప్రసూన, విద్యార్థిని విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు బలమైన మద్దతు

# "రా మెటీరియల్ అసిస్టెన్స్ స్కీమ్" -ఎంపీ గురుమూర్తి

తిరుపతి/పెన్ పవర్/జనవరి 19 కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న "రా మెటీరియల్ అసిస్టెన్స్ స్కీమ్" ఎంఎస్ఎంఈలకు ఎంతో ప్రయోజనకరమైన పథకమని తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి తెలిపారు.దేశీయంగా లేదా విదేశాల నుంచి ముడి సరుకులు కొనుగోలు చేసేందుకు అవసరమైన నిధుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు ఈ పథకం పెద్ద ఊరటనిస్తుందని పేర్కొన్నారు.ఉద్యోగ్ ఆధార్ లేదా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ కలిగిన తయారీ, సేవారంగ ఎంఎస్ఎంఈ యూనిట్లు ఈ పథకానికి అర్హులని, అయితే ట్రేడింగ్ కార్యకలాపాలకు మాత్రం అనుమతి లేదని స్పష్టం చేశారు.ఎన్ఎస్ఐసి ద్వారా 90 నుంచి 180 రోజుల వరకు క్రెడిట్ సదుపాయం అందించబడుతుందని తెలిపారు.భారీగా ముడి సరుకులు కొనుగోలు చేయడం వల్ల ధరల్లో లభించే తగ్గింపు ప్రయోజనం ఎంఎస్ఎంఈలకు అందుతుందని చెప్పారు.దిగుమతి ముడి సరుకుల విషయంలో లెటర్ ఆఫ్ క్రెడిట్ వంటి ప్రక్రియలను ఎన్ఎస్ఐసి నిర్వహించడం వల్ల పరిశ్రమలకు



సౌలభ్యం కలుగుతుందని తెలిపారు.ఈ పథకం ద్వారా ఎంఎస్ఎంఈలకు నాణ్యమైన ఉత్పత్తుల తయారిపై మరింత దృష్టి సారించే అవకాశం ఉంటుందని అన్నారు.అర్హులైన ఎంఎస్ఎంఇ యూనిట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పరిశ్రమలను అభివృద్ధి పరచుకోవాలని ఎంపీ మద్దిల గురుమూర్తి పిలుపునిచ్చారు.ఈ పథకం సంబంధించి మరిన్ని వివరాలు, దరఖాస్తు చేసుకునేందు కోసం ఞఞఞ.అంఱఎ.ఞశీ.ఱఅ వెబ్సైటుని సంప్రదించండి. ఈ పథకం ద్వారా స్థానిక ఉపాధి అవకాశాలు పెరిగి ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు.



## టీడీపీ నేత జి వి ఎన్ శేఖర రెడ్డిని ప్రమర్శించిన చేజర్ల

నెల్లూరు పెన్ పవర్ జనవరి 19.
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జి వి ఎన్ శేఖర రెడ్డి తండ్రి ఇటీవల శివక్యం చెందగా, నెల్లూరు లోని వారి నివాసంలో జి వి ఎన్ శేఖర రెడ్డి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి ఈరోజు పరామర్శించారు.వీరితో పాటు తెలుగుదేశం పార్టీ ముదిరాజ్ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ పి ఎల్ రావు,ఱ టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు ఎస్ కె రసూల్ తదితరులు కూడా శేఖర్ రెడ్డి ని పరామర్శించారు.

## జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో పారిశుధ్య పరిస్థితులపై కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ

నెల్లూరు పెన్ పవర్ జనవరి 19.
ప్రజల నుంచి వరుస ఫిర్యాదుల నేపథ్యంలో ప్రధాన ప్రభుత్వ వైద్యశాలలో పారిశుధ్య పరిస్థితులను జీ.జీ.హెచ్. అభివృద్ధి కమిటీ చైర్మన్ మడపర్తి శ్రీనివాసులు కలిసి పరిశీలించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.



నేటి ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని నెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో పారిశుధ్య పరిస్థితులను అధికారులు మరియు ప్రభుత్వ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి .పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచాలని అక్కడ సిబ్బందికి సూచించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నిత్యం వేలాదిమంది ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటారని, పారిశుధ్య పరిస్థితుల్లో కచ్చితంగా మార్పు రావాలి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రజల ఆరోగ్య విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. టీడీపీ నాయకులు కోటంరెడ్డిగిరిధర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జి.జి.హెచ్. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మడపర్తి శ్రీనివాసులు, డైరెక్టర్లు బ్రహ్మారెడ్డి, దారా మల్లి, నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ భీమినేని మురహరి తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత పశు ఆరోగ్య శిబిరాల పోస్టర్లు ఆవిష్కరణ

**-శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

రేపల్లె , పెన్ పవర్,జనవరి,19:
జాతీయ పశువ్యాధి నియంత్రణ పథక సౌజన్యంతో ఈనెల 19 నుండి నుండి 31-01-226 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ - పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిభిరాల పోస్టర్ ను మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ ఆవిష్కరించారు రైతులు శాఖ నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఆయా గ్రామాల్లో జరిగే శిబిరాలలో రైతులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని డిడి నాంచారయ్య కోరారు
ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ నాంచారయ్య, కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట్ యాదవ్, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు గుర్రం మురహరి, చిప్పల పార్థసారధి, సుభాష్, రవి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ యోగి వేమన 659వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో.... నూతన విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం కార్యక్రమంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

కర్నూల్ , పెన్ పవర్,జనవరి,19:
కర్నూల్ :శ్రీ యోగి వేమన 659 జయంతి సందర్భంగా కర్నూల్ మద్దూరు నగర్ లోని కాకతీయ పబ్లిక్ వెనుక ఉన్న తెలుగు తోట లో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నూతన విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు కర్నూల్ ,నంద్యాల వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి గారు,కాటసాని రాంభూపాల్ రెడ్డి గారుఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిర్రు ప్రతాప్ రెడ్డి గారు,విగ్రహ దాతలు శ్రీ కొండా వెంకటేశ్వర రెడ్డి గారు, ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీ పల్లె శ్రీధర్ రెడ్డి గారు, కర్నూలు జిల్లా ఉమ్మడి జిల్లా రెడ్డి సంఘం నేతలు పాల్గొన్నారుద

## ఈనెల 21న హెచ్ పి వి వ్యాక్సినేషన్ శిబిరం

రేపల్లె , పెన్ పవర్,జనవరి,19:
ఐఎంఏ ఎంసీఏ ఆర్గనైజ్ చేస్తున్న హెచ్ పి వి ( సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిక్సినేషన్ శిబిరం ఈ నెల 21వ తేదీ ఉదయం స్థానిక ఎంసీఏ హాల్లో ఉదయ ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందని ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ వసంతం వీర రాఘవయ్య తెలిపారు రిజిస్ట్రేషన్ చేయించుకున్న బాలికలు వారి తల్లిదండ్రులతో ఆధార్ కార్డుతో సహా 01 - 550 వరకు ఉదయం రావాలని కోరుతున్నాం .551 నుండి 1137 వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు వేయబడును. రోటరీ క్లబ్ గుంటూరు
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గుంటూరు వారి సంయుక్త నిర్వహణలో రేపల్లె ప్రాంత బాలికలకు శక్తి కార్యక్రమం కదా క్రింద ఇది జరుగుతున్నది. గుంటూరు రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ వడ్లమాని రవి కృషితో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు

## రేపల్లె పాస్టర్స్ ఫెలోషిప్ ద్వారా నూతన వస్త్రాలు అందజేత



రేపల్లె , పెన్ పవర్,జనవరి,19:
రేపల్లె నేతాజీ నగర్ నందుగల జేబీఎం చర్చిలో రేపల్లె పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ కట్టుపల్లి విజయ రాజు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ముఖ్యఅతిథిగా పాస్టర్ గిరిబాబు వర్తమానం అందించి నూతన వస్త్రాలు పాస్టర్సకు అందజేసినారు నూతనంగా కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది వైస్ ప్రెసిడెంట్ గా పాస్టర్ అద్దేపల్లి ఇస్సాకు సెక్రెటరీగా పాస్టర్ ఫ్రాన్సిస్ ట్రెజరర్ పాస్టర్ వరప్రసాదు కమిటీ సభ్యులు పాస్టర్ మోజెస్ సురేష్ లను ఎన్నుకోవడం జరిగింది రానున్న కాలంలో పాస్టర్సకి ఏ ఇబ్బంది వచ్చినా అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది...

## ఈనెల 19 నుండి 31 వరకు గ్రామాలలో పశువుల ఆరోగ్య శిబిరాలు

**-పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు నాంచారయ్య**

రేపల్లె , పెన్ పవర్,జనవరి,19:
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - పశు సంవర్ధక శాఖ వారి ద్వారా బాపట్ల జిల్లా, తెనాలి డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్. నాంచారయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామం లో ఉచిత పశుఆరోగ్య శిబిరాలు ఈ నెల 19 తేదీ సోమవారం నుండి 31 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది... ఈ ఉచిత పశు ఆరోగ్య శిబిరాల లో అందించు సేవలు పశువైద్య సేవలు, పశుగర్భ కోశా వ్యాధుల చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులు పంపిణీ, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ పద్ధతిలో పశువులు యాజమాన్య పద్ధతులు మీద అవగాహన సదస్సు లు జరుగుతాయి అని డిప్యూటీ డైరెక్టర్ వారు ఈ అవకాశాన్ని రైతుసోదరులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి ఆయన కోరారు.రేపల్లే మండలం లో సోమవారం నాడు పేటేరు బేతపూడి గ్రామాలలో నిజాంపట్నం మండలం లో అడవులదీవి గ్రామం ఆరోగ్య శిబిరాలు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## దైవభక్తితో పాటు దేశభక్తి కలిగి ఉండాలి

**:- బాపట్ల జిల్లా బాలవికాస్ కన్వీనర్ యల్లాప్రగడ సీతాపతి :-**

రేపల్లె , పెన్ పవర్,జనవరి,19:
సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భారత మాత పూజా కార్యక్రమం నిర్వహించారు. .




వివేకానంద జయంతి 12వ తేదీ నుండి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం వరకు జరుగుతున్న భారతమాత పూజా కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతాపతి మాట్లాడుతూ భారత మాత పూజలు జరుపుకుంటూ దేశభక్తిని నింపుకుంటూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో గ్రామ ధార్మిక సమితి ఆధారంగా భారతమాత పూజలు నిర్వహించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు యల్లావుల అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు

## బంతిపూల సాగు రైతులకు కేంద్రప్రభుత్వం నగదు ప్రోత్సాహం

పలమనేరు,పెన్ పవర్, జనవరి 19,



ప్రస్తుతం బంతిపూల ధర పడిపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. అయితే ఉద్యానశాఖ ద్వారా బంతి, చామంతి,రోజా లాంటి విడిపూలు సాగుచేస్తున్న రైతులకు కేంద్రప్రభుత్వం శుభవార్త చెప్పిందని మండల ఉద్యానవన శాఖఅధికారి వరప్రసాద్ సోమవారం అన్నారు. ఇందులో భాగంగా ఎకరాకు 8వేల రూపాయలు పంట ప్రోత్సాహకశీ కింద ప్రభుత్వం అందిస్తోందన్నారు.కనుక రైతులు తమ పరిధిలోని రైతుసేవా కేంద్ర సిబ్బందిని కానీ మండల ఉద్యాన అధికారిని కానీ సంప్రదించి సబ్సిడీని పొందవచ్చన్నారు. అయితే మంచు కురవడం వలన పూలనాణ్యత దెబ్బ తిని ధరలు తగ్గుముఖం పట్టాయి.కానీ రాబోయే రోజుల్లో పూలనాణ్యత పెరిగి మంచి ధర పలికే అవకాశం ఉందని ఆయన అన్నారు.

## మహాత్మా గాంధీ పేరును తొలగించడం దేశానికే అవమానం - షేక్ నాయకుల ఫయాజ్

గూడూరు, పెన్ పవర్,జనవరి,19:



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఏ) రద్దు చేయాలనే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం కొత్తగా జి రామ్ జి పథకాన్ని ప్రవేశపెట్టిందని సోమవారం గూడూరు లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు షేక్ నాయకుల ఫయాజ్ విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే విధంగా కేంద్రం జి రామ్ జి పథకాన్ని తీసుకువచ్చిందని, ఈ మార్పుల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసే ఉద్దేశమే ఈ కొత్త పథకం వెనుక దాగి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో పేదరిక నిర్మూలన, వలసలను అరికట్టే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే లోటు బడ్జెట్లో ఉండగా, జి రామ్ జి పథకం వల్ల రాష్ట్రంపై సుమారు 40 శాతం ఆర్థిక భారం పడే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పర్వతాల శ్రీనివాసులు గౌడ్,గూడూరు పట్టణ అధ్యక్షుడు ఎం డి గౌస్ బాషా, గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఇబ్రహీం,గూడూరు పట్టణ మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పొట్టి ఫార్మాట్‌పై ఫోకస్: ఇండియా, న్యూజిలాండ్ టీ20 సిరీస్.. షెడ్యూల్, స్క్వాడ్ వివరాలు ఇవే!




**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూజిలాండ్ పై వన్డే ఫార్మాట్‌లో ఇండియా స్వదేశంలో తొలిసారి సిరీస్ ఓడిపోయింది. డారిల్ మిచెల్ (131 బాల్స్‌లో 15 ఫోర్లు, 3 సిక్సర్లతో 137) , గ్లెన్ ఫిలిప్స్ (88 బాల్స్‌లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 106) అద్భుత సెంచరీలకు తోడు బౌలర్లు రాణించడంతో హోల్కర్ స్టేడియంలో ఆదివారం (జనవరి 18) జరిగిన మూడో వన్డేలో కివీస్ 41 రన్స్ తేడాతో ఇండియాను ఓడించింది. ఫలితంగా సిరీస్‌ను 21తో సొంతం చేసుకుంది. తొలి వన్డేలో ఇండియా గెలిస్తే.. రెండు మూడు వన్డేల్లో న్యూజిలాండ్ జయభేరి మోగించింది. వన్డే సిరీస్ ముగియడంతో ఇప్పుడు ఫ్యాన్స్ అందరూ టీ20 సిరీస్ చూడాలని ఆతృత్తగా కనిపిస్తున్నారు. 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా ఇండియా, న్యూజిలాండ్ జట్ల మధ్య తొలి టీ20 బుధవారం (జనవరి 21) జరగనుంది. వరల్డ్ కప్ ముందు ఇరు జట్లకు ఇదే ఇరు జట్లకు చివరి సిరీస్. జనవరి 21 నుంచి జనవరి 31 వరకు ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ జరగనుంది. ఇండియాకు సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీ చేయనున్నాడు. మరోవైపు న్యూజిలాండ్ జట్టును మిచెల్ సాంట్నర్ లీడ్ చేయనున్నాడు. ఇండియాపై సిరీస్ గెలుచుకున్న కివీస్ ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోంది. మరోవైపు టీ20 ల్లో తిరుగులేకుండా దూసుకెళ్తున్న టీమిండియా సిరీస్ నెగ్గుతామనే ధీమాగా కనిపిస్తోంది. ఈ సిరీస్ షెడ్యూల్, రెండు జట్ల స్క్వాడ్ వివరాలు ఇప్పుడు చూద్దాం..

**ఇండియా, న్యూజిలాండ్ టీ20 షెడ్యూల్:**

బుధవారం (జనవరి 21): తొలి టీ20: విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం, నాగ్‌పూర్

శుక్రవారం (జనవరి 23): రెండో టీ20: షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియం, రాయ్‌పూర్

ఆదివారం (జనవరి 25): మూడో టీ20: బర్సపారా క్రికెట్ స్టేడియం, గౌహతి

బుధవరం (జనవరి 28): నాలుగో టీ 20:వైఎస్ రాజశేఖర రెడ్డి ACA`VDCA క్రికెట్ స్టేడియం, విశాఖపట్నం

శనివారం (జనవరి 31): ఐదో టీ20: గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియం, తిరువనంతపురం

**ఇండియా స్క్వాడ్:**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), శ్రేయాస్ అయ్యర్ (తొలి మూడు టీ20లు), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), రింకు సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, రవి బిష్ణోయ్, ఇషాన్ కిషాన్

**న్యూజిలాండ్ స్క్వాడ్:**

మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, జాక్ ఫౌల్క్స్, మాట్ హెన్రీ, కైల్ జామిసన్, బెవాన్ జాకబ్స్, డారిల్ మిచెల్, జేమ్స్ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రాచిన్ రవీంద్ర, టిమ్ రాబిన్సన్, ఇష్ సోధి

## ఆరు నెలలు ఆగాల్సిందే: రోహిత్, కోహ్లీ కనిపించేది అప్పుడే.. టీమిండియా నెక్ట్స్ వన్డే షెడ్యూల్ ఇదే




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ ప్లేయర్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మళ్ళీ ఎప్పుడు అంతర్జాతీయ క్రికెట్ లో కనిపిస్తారో అని ఫ్యాన్స్ ఎదురు చూపులు చూస్తున్నారు. రోకో జోడీ సూపర్ ఫామ్ లో ఉండడంతో వీరి ఆటను చూడడానికి ఫ్యాన్స్ తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ ఒకటే ఫార్మాట్ ఆడడంతో వన్డే షెడ్యూల్ పై ఎదురు చూడాల్సిన పరిస్థితి. తాజాగా న్యూజిలాండ్ తో జరిగిన సిరీస్ ను ఇండియా 1-2 తేడాతో ఓడిపోయింది. ఆదివారం (జనవరి 18) ఇండోర్ వేదికగా హోల్కర్ క్రికెట్ స్టేడియంలో ముగిసిన ఈ మ్యాచ్ లో 41 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. కివీస్ తో సిరీస్ ముగిశాక ఇండియా తర్వాత వన్డే షెడ్యూల్ ఏంటో ఫ్యాన్స్ తెలుసుకోవడానికి ఆసక్తిగా ఉన్నారు. ఇండియా తర్వాత వన్డే షెడ్యూల్ జూలై లో ఇంగ్లాండ్ తో ఆడాల్సి ఉంది. భారత క్రికెట్ జట్టు 2026లో వైట్-బాల్ సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో టూర్ కు వెళ్లనుంది. ఇందులో భాగంగా మొత్తం 8 మ్యాచ్ లు ఆడనుంది. మొదట 5 టీ20 మ్యాచ్ లు ఆ తర్వాత 3 వన్డేలు జరగనున్నాయి. జూలై 14 నుంచి 19 మధ్య వన్డే సిరీస్ జరుగుతుంది. మూడు వన్డేలు బర్మింగ్‌హామ్, కార్డిఫ్, లండన్‌లో జరుగుతాయి. జూలై 4, జూలై 7, జూలై 9, జూలై 11 న వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు టీ 20 మ్యాచ్ లు జరుగుతాయి. మాంచెస్టర్, నాటింగ్ హోమ్, బ్రిస్టల్, సౌతాంప్టన్ వేదికలుగా ఈ మ్యాచ్ లు జరుగుతాయి.

ప్రస్తుతం ఇండియా న్యూజిలాండ్ తో 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ ఆడడానికి సిద్ధంగా ఉంది. ఆ తర్వాత ఫిబ్రవరి లో టీ20 వరల్డ్ కప్ జరుగుతుంది. మార్చ్ నుంచి మే వరకు ఐపీఎల్ లో ప్లేయర్స్ బిజీ కానున్నారు. ఐపీఎల్ తర్వాత 2026 జూన్ లో ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ ఉన్నట్టు చర్చలు నడుస్తున్నాయి. అయితే వీటి గురించి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. జూలై లో ఇంగ్లాండ్ తో ఇండియా తమ తదుపరి సిరీస్ ఆడడం ఖాయంగా మారింది. అంటే కోహ్లీ, రోహిత్ ను చూడడానికి మరో 6 నెలల పాటు ఆగాల్సిందే.

ఇటీవలే న్యూజిలాండ్ తో ముగిసిన వన్డే సిరీస్ లో రోహిత్ శర్మ పెద్దగా ఆకట్టులేకపోయాడు. మూడు మ్యాచ్ ల్లో వరుసగా 26, 24, 11 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అదే సమయంలో కోహ్లీ మాత్రం అద్భుతంగా రాణించాడు. సిరీస్ తొలి మ్యాచ్ లో కోహ్లీ 91 బంతుల్లో 93 పరుగులు చేశాడు. రెండో మ్యాచ్‌లో 29 బంతుల్లో 23 పరుగులకు ఔటయ్యాడు. ఆదివారం (జనవరి 18) ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో జరిగిన చివరి వన్డేలో 108 బంతుల్లో 124 పరుగులు చేశాడు. ఓవరాల్ గా మూడు మ్యాచ్ ల్లో 80 యావరేజ్ తో 240 పరుగులు చేశాడు.

**ఇండియా, ఇంగ్లాండ్ 2026 వన్డే, టీ20 షెడ్యూల్:**

జూలై 14: మొదటి వన్డే – ఎడ్జ్‌బాస్టన్, బర్మింగ్‌హామ్, సాయంత్రం 5:30

జూలై 16: రెండవ వన్డే – సోఫియా గార్డెన్స్, కార్డిఫ్, సాయంత్రం 5:30

జూలై 19: మూడవ వన్డే – లార్డ్స్, లండన్, మధ్యాహ్నం 3:30

**టీ20 సిరీస్ షెడ్యూల్:**

జూలై 1: మొదటి టీ20 బ్యాంక్స్ హోమ్స్ రివర్‌సైడ్, డర్హామ్, రాత్రి 11 గంటలకు

జూలై 4: 2వ టీ20 – ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్, రాత్రి 7 గంటలకు

జూలై 7: 3వ టీ20 ట్రెంట్ బ్రిడ్జ్, నాటింగ్‌హామ్, రాత్రి 11 గంటలకు

జూలై 9: 4వ టీ20 – సీట్ యునిక్ స్టేడియం, బ్రిస్టల్, రాత్రి 11 గంటలు

జూలై 11: 5వ టీ20 యుటిలిటా బౌల్, సౌతాంప్టన్, రాత్రి 11 గంటలు

## ఇండియా, ఆస్ట్రేలియా కాదు.. వరల్డ్ కప్ గెలిచేది ఆ జట్టే: దిగ్గజ క్రికెటర్ జోస్యం






**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ ను భారత్, శ్రీలంకలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నమెంట్ లో భాగంగా తొలి మ్యాచ్ ఫిబ్రవరి 7న పాకిస్తాన్- నెదర్లాండ్ మధ్య జరగుతుంది. వరల్డ్ కప్ కు కేవలం 20 రోజుల సమయం మాత్రమే ఉంది. ఇప్పటికే టీమిండియాతో పాటు దాదాపు అన్ని జట్లు వరల్డ్ కప్ కు తమ స్క్వాడ్ ను ప్రకటించేశాయి. వరల్డ్ కప్ చరిత్రలో తొలిసారి 20 జట్లు పోటీ పడుతుండడంతో ఈ మెగా టోర్నీకి భారీ హైప్ నెలకొంది. ఇండియా, ఆస్ట్రేలియా జట్లు ఈ మెగా టోర్నీలో ఫేవరేట్ గా బరిలోకి దిగుతున్నాయి. 2026 టీ20 వరల్డ్ కప్ ఇండియా లేదా ఆస్ట్రేలియా లేదా ఇంగ్లాండ్ గెలుచుకుంటుందని భావిస్తుంటే ఇంగ్లాండ్ దిగ్గజ క్రికెటర్ మైకేల్ వాన్ జోస్యం ప్రస్తుతం వైరల్ అవుతోంది. టీ20 వరల్డ్ కప్ ముందు మైకేల్ వాన్ మాట్లాడుతూ వరల్డ్ కప్ గెలిచే జట్టును చెప్పి కొంచెం ఆశ్చర్యానికి గురి చేశాడు. తాజాగా టీమిండియాకు షాక్ ఇచ్చి వన్డే సిరీస్ ను 2-1 తేడాతో గెలుచుకున్న న్యూజిలాండ్ జట్టు వరల్డ్ కప్ గెలవగలదని వాన్ అభిప్రాయపడ్డాడు. వాన్ ఎక్స్ లో ఇలా రాసుకొచ్చాడు. "న్యూజిలాండ్ టీ20 వరల్డ్ కప్ గెలవొచ్చు. ఆ జట్టులో ఎప్పుడూ బలమైన ప్లేయర్స్ ఉంటారు. ఈ సారి వరల్డ్ కప్ కొడుతుంది". అని వాన్ తన అభిప్రాయాన్ని తెలిపాడు. ఈ సారి ఈ మెగా టోర్నీలో 20 జట్లు తలపడనున్నాయి. భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్ లో భాగం కానున్నాయి. భారత్‌లో జరిగే మ్యాచ్ లు 5 స్టేడియాల్లో జరుగుతాయి. అహ్మదాబాద్, దిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక శ్రీలంక లో 3 వేదికల్లో నిర్వహించనున్నారు. ప్రారంభ, ఫైనల్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.

**మహిరా శర్మ: యూత్‌ఫుల్ ఆకర్షణ, పెరుగుతున్న స్టార్‌డమ్**



## 100 కోట్లు.. బాలయ్య, నాగ్ నెక్ట్స్ ప్లాన్స్ తో సాధ్యమేనా?





టాలీవుడ్ సీనియర్ హీరోలు నందమూరి బాలకృష్ణ, కింగ్ నాగార్జున ఇప్పుడు తమ అప్ కమింగ్ మూవీస్ తో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్ గా అఖండ 2: తాండవం మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన బాలయ్య.. ఇప్పుడు డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వర్క్ చేస్తున్నారు. ఇప్పటికే వారి కాంబోలో వీరసింహారెడ్డి సినిమా రాగా.. ఇప్పుడు మరోసారి కలిసి సినిమా చేస్తున్నారు.పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న ఆ సినిమాలో బాలయ్య డ్యూయల్ రోల్ పోషిస్తున్నారు. రెండు పాత్రలకు సంబంధించిన లుక్స్ ఇప్పటికే రిలీజ్ అయ్యి.. మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. సినిమాపై ఆడియన్స్ తోపాటు అభిమానుల్లో సూపర్ బజ్ క్రియేట్ చేశాయి. 2026 దసరాకు ఆ సినిమాతో బాలయ్య ప్రేక్షకుల ముందుకు రానున్నారని టాక్ వినిపిస్తోంది.అదే సమయంలో నాగార్జున ప్రస్తుతం తన 100వ సినిమా చేస్తున్నారు. చివరగా శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన కూలీ మూవీతో థియేటర్స్ లో సందడి చేసిన ఆయన.. ఇప్పుడు రా కార్తీక్ దర్శకత్వంలో కింగ్ 100 చేస్తున్నారు. యాక్షన్ ఫ్యామిలీ డ్రామాగా సినిమా ఉండనుందని తెలుస్తోంది. నాగ్ కెరీర్ లో ల్యాండ్ మార్క్ మూవీ కావడంతో అంతా భారీ అంచనాలు పెట్టుకున్నారు.అయితే ఇప్పుడు బాలయ్య, నాగ్ షూటింగ్స్ లో పాల్గొంటుండగా.. సోషల్ మీడియాలో కొత్త చర్చ మొదలైంది. వారిద్దరూ రూ.100 కోట్ల షేర్ మార్క్ ఎప్పుడు అందుకుంటారోనని అంతా మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికే కెరీర్ లో కొన్ని వందల సినిమాలు చేసిన వారు.. రూ.100 కోట్ల షేర్ ను ఏ మూవీతో కూడా సాధించలేదు. కానీ టాలీవుడ్ కు చెందిన అనేక మంది హీరోలు ఆ ఘనత అందుకున్నారు.సీనియర్ హీరోల్లో చిరంజీవి, వెంకటేష్ తోపాటు ప్రభాస్, ఎన్టీఆర్, మహేష్ బాబు, రామ్ చరణ్, అల్లు అర్జున్, పవన్ కళ్యాణ్ సహా పలువురు రూ.100 కోట్ల షేర్ ను ఆయా చిత్రాలతో ఇప్పటికే సాధించారు. అందుకే ఇప్పుడు బాలకృష్ణ, నాగార్జున వంతు మాత్రమే మిగిలింది. దీంతో తమ అప్ కమింగ్ మూవీస్ తో వారిద్దరూ ఆ మార్క్ ను అందుకోవాలని అంతా కోరుకుంటున్నారు.నిజానికి బాలయ్య.. అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి వంటి సినిమాలతో రూ.100 కోట్ల షేర్ దగ్గరకు వెళ్లి ఆగిపోయారు. నాగార్జున కూడా సేమ్ అంతే. ఆయన నటించిన సోగ్గాడే చిన్నినాయనా, బంగార్రాజు వంటి సినిమాలు రూ.70 కోట్ల షేర్ వరకు రాబట్టాయి. అందుకే ఇప్పుడు అప్ కమింగ్ మూవీలతో రూ.100 కోట్ల షేర్ మార్క్ ను నాగ్, బాలయ్య అందుకుంటారో లేదో అన్నది వేచి చూడాలి.

**నుపుర్ సనన్ ఆమె హల్దీ వేడుకలో పసుపు రంగులో మెరుస్తుంది**



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com